జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP  సంపుటి : 1  సంచిక: 161  శుక్రవారం 7 నవంబర్– 2025 పేజీలు : 4  వెల 2 /-


Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో

# డేటా ఆధారిత పాలనపై సదస్సు





**అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ వ్యాలీ ప్రారంభం**

సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు,
హెచ్ఓడీలువీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన
జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు
ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన
అందించాలన్న ముఖ్యమంత్రి

2 లో

## ఏపీలో గ్రామ సచివాలయాల పేరు మార్పు: సీఎం చంద్రబాబు



అమరావతి, (సందేశం టైమ్స్): సీఎం చంద్రబాబు నాయుడు గురువారం కీలక నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై సమీక్ష అనంతరం, ఆయన గ్రామ సచివాలయాల పేరును మారుస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై గ్రామ సచివాలయాలను 'విజన్ యూనిట్స్' గా పిలవాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ గ్రామ సచివాలయాల వ్యవస్థను 2019 అక్టోబరు 2న మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

## పేదలకు చదువు భారం కాకూడదు: జగన్



అమరావతి,(సందేశం టైమ్స్) : వైసీపీ ప్రభుత్వ హయాంలో 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, గ్రామ, వార్డు సచివాలయాల్లోనే 1.2 లక్షల ఉద్యోగాలు కల్పించామని వైఎస్ జగన్ తెలిపారు. పేదలకు చదువు భారం కాకూడదని, కానీ చంద్రబాబు పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో అన్నింటినీ ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన నిధులు పెండింగ్‌లో పెట్టారని పేర్కొన్నారు.

## దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా బయటకు వస్తాయ్: షర్మిల



విజయవాడ,(సందేశం టైమ్స్) :బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కుల్లో ఢిల్లీకి పంపించారు. ఈరోజు (గురువారం) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిన్న హైడ్రోజన్ బాంబ్ పేల్చారని..

మిగతాది 2లో

## పత్తి రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి,(సందేశం టైమ్స్) : రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025–26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు.

మిగతాది 2లో

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటీషన్ పై విచారణ వాయిదా

ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



మిగతాది 2లో

అమరావతి,(సందేశం టైమ్స్) :ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది: హోంమంత్రి అనిత

డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక



అమరావతి,(సందేశం టైమ్స్) : ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మిగతాది 2లో

## ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేశారో .. పట్టాభి వార్నింగ్

విశాఖపట్నం,(సందేశం టైమ్స్) : వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని ఆరోపించారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్ , పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు.

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది: హోంమంత్రి అనిత

'కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు.

తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## పత్తి రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ , ఆధార్ ఆధారిత పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. నుంచి కు రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఏపీ నకిలీ మద్యం కేసు.. నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

## దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా బయటకు వస్తాయ్: షర్మిల

దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు.

## విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకున్న సంగని రాజు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6నవంబర్: ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ సంగని రాజు విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. అమెరికాలోని మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ నుండి డాక్టరేట్ ఇన్ మాథమెటిక్స్ మరియు "విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించాయి. విద్యా రంగంలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న రాజు కృషికి ఈ గౌరవం లభించింది. గణిత బోధనలో తన ప్రస్థానం ప్రారంభించి, విద్యార్థుల మేధస్సును మలచడంలో, సమగ్ర విద్యా విధానాన్ని ప్రోత్సహించడంలో ఆయన చూపిన కృషి అపారమైనది. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపుల సందర్భంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాజు ను అభినందించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజు , "విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాదు. అది బాధ్యతగల, ధైర్యవంతమైన భవిష్యత్



పౌరులను తీర్చిదిద్దే ప్రక్రియ," అని తెలిపారు. మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ డాక్టరేట్ మరియు విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ అవార్డు లభించడం ద్వారా ఆయన జీవిత లక్ష్యం అయిన ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం అనే సంకల్పం మరింత బలపడిందని పేర్కొన్నారు

## శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించిన సందేశం టైమ్స్ ప్రతినిధి



(సందేశం టైమ్స్):సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6నవంబర్: సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం బోరంచ గ్రామంలోని మంజీరా నది ఒడ్డున వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తమ్ములి లక్ష్మి సంగమేశ్వర్ దంపతులు గురువారం నాడు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ స్వామి దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్ములి లక్ష్మి సంగమేశ్వర్ దంపతులు "అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ కటాక్షించాలి" అని ఆకాంక్షించారు.

# సృష్టిలో ఎన్నో వింతలు

## చీమలకు భయపడి ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడిన మహిళ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6నవంబర్: సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పీఎస్ పరిధిలోని నవ్య హోమ్స్ కాలనీలో చీమలకు భయపడి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న చిందం మనీషా(25 మనీషాకు చిన్నప్పటి నుండి చీమలు అంటే భయం మైర్మోకోఫోబియా వ్యాధి ఉన్నట్లు తెలిపిన సీఐ నరేష్ శ్రీకాంత్(35)ను 2022లో వివాహం చేసుకోగా, అన్వికా(3) కూతురు ఉండగా ఆత్మహత్య చేసుకున్న మనీషా భర్త డ్యూటీకి వెళ్ళిన సమయంలో ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని మనీషా బలవన్మరణం ఐయాం సారీ అన్వి జాగ్రత్త.. అన్నవరం, తిరుపతి హుండీలో రూ.1116 వేయాలని అలాగే ఎల్లమ్మకు వాడు బియ్యం పోయడం మర్చిపోకండి అని రాసిన లేఖ లభ్యం ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



## షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచనలు




సూర్యాపేట జిల్లా, కోదాడ: గౌరవనీయ ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జయ పాఠశాలలో షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లేష్ గారు మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే వెంటనే షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712686056 కు సమాచారమివ్వాలని సూచించారు. అలాగే సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. విద్యార్థినులు "టీ సేఫ్" యాప్ గురించి తెలుసుకుని ఉపయోగించాలన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా నంబర్లు, ఏటీఎం పిన్‌లు వంటి వివరాలను సోషల్ మీడియాలో పంచుకోవద్దని హెచ్చరించారు. అలాగే వ్యక్తిగత ఫోటోలను డీపీగా ఉంచరాదని, అనవసరమైన బ్లూ లింక్‌లను క్లిక్ చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుళ్లు సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిహార్ ఓటర్లు కోరుతున్న మార్పు ఏమిటి

'బద్లావ్ తో హెూనా ఛాహియే' (ఒక మార్పు రావాలి) అని తనను తాను 'నాయీ'గా స్వయంగా చెప్పుకున్న ఒక పెద్ద మనిషి అన్నాడు. ఆ వ్యాఖ్యకు ప్రతిస్పందనగా కర్పూరీ ఠాకూర్ గురించి నేను ప్రస్తావించాను. ఆయన ముఖంలో ఆనందరేఖలు విరిశాయి. అయితే తాను, తన కుటుంబలోని 20 మంది ఓటర్లు ఓటు వేసేందుకు ప్రేరణ అయ్యే మార్పు ఏమిటో ఆయన విడమరిచి చెప్పలేదు. 'అబ్ ఆప్ సమ్జా జాయియే' (మీరు మీ అభిప్రాయానికి రావచ్చు) అని ఆయన నిష్కర్షగా అన్నాడు.మార్పు ఏమిటి? ప్రభుత్వం మారడం, పాలనా వ్యవస్థలో మార్పు సంభవించడమే మార్పు అని నేను విశ్వసిస్తున్నాను. బిహార్‌కే కాదు, దేశానికీ ఇటువంటి మార్పు అత్యవసరమని, జరూరుగా జరగాలని భావిస్తున్నాను. అయితే బిహార్ ఓటర్లు ఆకాంక్షిస్తున్న మార్పు బహు విధాలుగా ఉండడంతో పాటు అస్పష్టంగా ఉన్నది. ఉత్తర బిహార్‌లో పక్షం రోజుల పర్యటనతో ఈ వాస్తవం నాకు తెలిసివచ్చింది. మార్పు బహుళత్వం, అస్పష్టత గురించి నా పర్యటనానుభవాలు నన్ను జాగరూకుడిని చేశాయి. సాధారణ ఓటర్ల (అత్యధికులు పురుషులే)తో మాటా మంతీ ద్వారా బిహారీలు బహుళ మార్పులు కోరుతున్నారని, అవి ఒక దానితో ఒకటి పోటీ పడడమే కాకుండా ఘర్షణపడుతున్నాయని కూడా నాకు విశదమయింది. అనేక పరివర్తనలను సాధించవలసిన బృహత్తర బాధ్యతను సున్నిత ప్రజాస్వామిక సాధనమైన ఓటు నిర్వహిస్తోంది. ఆ పరివర్తనలను సంపూర్ణంగా సాధించడంలో ఇప్పటికే చాలా జాప్యం చోటుచేసుకున్నది.మొదటి మార్పు సామాజిక న్యాయం. అగ్ర కులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాధించవలసిన సామాజిక విప్లవం. బిహార్ జనాభాలో 11 శాతం కంటే తక్కువగా ఉన్న అగ్ర కులాలవారు సమాజం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలపై సంపూర్ణ పెత్తనం చెలాయిస్తున్నారు. పేదలు, నిరుపేదలను సంఘటితపరచడం ద్వారా కుల వ్యవస్థ వెన్ను విరచడాన్ని లక్ష్యంగా చేసుకున్న మండల్ ఉద్యమానికి లాలూప్రసాద్ యాదవ్ నాయకత్వం వహించారు. అయితే ముఖ్యమంత్రి పదవిని ఆయన రెండు పర్యాయాలు నిర్వహించిన తరువాత ఆ సామాజిక విప్లవం నిలిచిపోయింది. పరిపాలన పట్ల అశ్రద్ధ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఉదాసీనత, అధికారాన్ని ఒక కులం చుట్టూ కేంద్రీకృతం చేసి, కుటుంబ పాలన చేయడంతో లాలూ మూడో పర్యాయం పదవీ కాలం ముగించేనాటికి ప్రభుత్వం మారితీరవలసిన అనివార్యత ఏర్పడింది. సామాజికంగా వెనుకబడిన కులాల, ఆర్థికంగా వెనుకబడిన కులాల, మహా దళితుల మద్దతుతో అగ్ర కులాల ఆధిపత్యం మళ్లీ రాజ్యాధికారాన్ని సాధించుకున్నది. క్రింది స్థాయి సామాజిక శ్రేణులలో ఐక్యత యాదవ్%-% ముస్లిం సంకీర్ణంగా సంకోచించింది (ఇటీవలి కుల గణన ప్రకారం బిహార్ జనాభాలో యాదవులు 14.2శాతం కాగా ముస్లింలు 17.7శాతంగా ఉన్నారు). అగ్రకులాల/ వెనుకబడిన కులాల విభజన మధ్యలో నితీశ్ కుమార్ నిలబడ్డారు. తద్వారా బిహార్ రాజకీయాలలో ఒక కీలక నాయకుడుగా ఆయన ప్రభవించారు. సామాజిక విప్లవం తిరోగమనానికి ఆయన తోడ్పడ్డారు!ప్రస్తుత ఎన్నికలలో ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్ తన సామాజిక సంకీర్ణాన్ని ముస్లిం%-%యాదవ్ సమీకరణ పరిధి నుంచి విస్తృతం చేసేందుకు ప్రయత్నించింది. మల్లాహ్ కులస్తులకు (బిహార్ జనాభాలో 2.6శాతం) ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖేశ్ సహాని నాయకత్వంలోని వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీనిబీ చౌరాసియా, బరాయీ, తంబోలి సామాజిక వర్గాలకు (బిహార్ జనాభాలో 1.7శాతం) ప్రాతినిధ్యం వహిస్తున్న ఐపీ గుప్తా నేతృత్వంలోని ఇండియన్ ఇన్‌క్లూజివ్ పార్టీ (ఐఐపీ)కి మహాఘట్ బంధన్‌లో స్థానం కల్పించారు. బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా రవిదాసి వర్గానికి (బిహార్ జనాభాలో 5.6 శాతం) చెందిన నాయకుడిని నియమించడం ద్వారా కోల్పోయిన దళిత్ ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ముస్లిం ఓటర్లను సంఘటితపరచడం ద్వారా లబ్ధి పొందేందుకు కూడా ప్రతిపక్ష కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఈ ప్రయత్నాల ద్వారా గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీఏకు లభించిన 8శాతం ఓట్ల ఆధిక్యాన్ని తగ్గించటం లేదా స్వాయత్తం చేసుకోవటంలో మహాఘట్‌బంధన్ సఫలమవుతుందా అనేది వేచి చూడాలి.ఇక నిలిచిపోయిన రెండో పరివర్తన సుశాసన్ (సుపరిపాలన). అభివృద్ధి సాధనలో నాణ్యమైన ఫలితాలను సాధించవలసిన అవసరం మరే రాష్ట్రంలో కంటే బిహార్‌లోనే అత్యధికంగా ఉన్నది. నితీశ్‌కుమార్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుపరిపాలనకు శ్రీకారం చుట్టారు. పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్విఘ్నంగా అమలుపరిచారు. రహదారుల నాణ్యతలో గణనీయమైన మెరుగుదలను సాధించారు. అయితే ఆ సుపరిపాలనా వెలుగులు ఎంతో కాలం నిలవలేదు. మసకబారిపోయాయి. ప్రజల మద్దతును నిలుపుకునేందుకు నితీశ్ ప్రభుత్వం అనేక గిమ్మిక్‌లు చేసింది. ప్రజల మద్దతును నిలబెట్టుకోగలిగింది గానీ సుపరిపాలనను కొనసాగించడంలో విఫలమయింది. నితీశ్ ప్రభుత్వం పదిహేను సంవత్సరాల క్రితం మంచిరోడ్లను నిర్మించిన విషయాన్ని బిహారీలు ఇప్పటికీ గుర్తు చేసుకొంటున్నారు. నితీశ్ రాక ముందు అన్నీ గతుకుల రోడ్లే కదా అని ఒక వృద్ధుడు వ్యాఖ్యానించాడు. నితీశ్ ప్రభుత్వం మద్యపానాన్ని నిషేధించింది. అయితే దీనికి ప్రజల మద్దతు సంపూర్ణంగా లభించలేదు. కల్తీ మద్యం విక్రయాలు పెరిగిపోయాయి. ఆ కల్తీ మద్యంతో సంభవిస్తున్న మరణాల సంఖ్య పెరిగిపోతూనే ఉన్నది. దీనికి తోడు మాదకద్రవ్యాల బెడద పెచ్చరిల్లింది.

# ట్రేడింగ్ యాప్ పేరిట కోటిన్నర రూపాయలు కొట్టేశారు



తిరుపతి, నవంబరు 6(సందేశం టైమ్స్) : ట్రేడింగ్ యాప్ పేరుతో సైబర్ నేరగాళ్లు కోటిన్నర రూపాయలు కొట్టేశారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని డీమార్ట్ సమీపంలో ఉంటున్న చైతన్య కుమార్, వెంకటేష్‌కు ఆన్లైన్ ద్వారా ఒక గుర్తు తెలియని వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అంగారి ట్రేడ్ యాప్‌లో పెట్టుబడి పెడితే రెండింతలు లాభాలు వస్తాయని నమ్మించడంతో కోటి రూపాయలు పెట్టుబడి పెట్టారు.అనుకున్నట్టే యాప్ లో భారీగా లాభాలు చూపించాయి. దీంతో, లాభం వచ్చిన నగదును చైతన్య, వెంకటేష్ విత్ డ్రా పెట్టారు. ఎంతసేపు చూసినా.. డబ్బు అకౌంట్లో పడకపోవడంతో సదరు వ్యక్తికి ఫోన్ చేశారు. అతడి మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయామని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

# తెగిన చెరువుల కట్టలు.. భయాందోళనలో ప్రజలు




తిరుపతి, నవంబరు 6(సందేశం టైమ్స్) : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం కె.వి.బిపురంలో పెను ప్రమాదం తప్పింది. కాసేపటిక్రితం రాయలచెరువు, కల్లాత్తూరు చెరువులకు కట్టలు తెగటంతో ఊర్లమీదకు నీరు భారీగా వస్తోంది. ఒక్కసారిగా 10 అడుగుల కంటే ఎత్తు నీరు ఊర్ల మీదకు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలు వెంటనే అప్రమత్తం అవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇళ్లపైకి చేరుకున్న వారు తప్ప, చిన్న పిల్లలు, పెద్దల పరిస్థితిపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇళ్లు నీట మునగటంతో పాతపాలెం గ్రామస్తులు వక్క గ్రామాలకు తలిపోయారు. ఒక్కసారిగా నీరు రావడంతో పంటపొలాలు మునిగిపోయాయి. గొర్రెలు, పశువులు నీటిలో కొట్టుకుపోయాయి. దీంతో రాయల్ చెరువు పరిసర ప్రాంత ప్రజలను అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సహాయం కోసం తమను ఆశ్రయించాలన్నారు.

# రెట్టింపు రాయల్టీ!

## ఎఎంఆర్' ఇష్టారాజ్యం

## గ్రానైట్ గనుల లీజు ప్రైవేటు సంస్థకు అప్పగించిన ఫలితం

## గగ్గోలు పెడుతున్న గానైట్ ఫ్యాక్టరీల యజమానులు



ఒంగోలు బ్యూరో నవంబరు 6(సందేశం టైమ్స్) : గ్రానైట్ రాయల్టీ వసూళ్ల బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకొని ఎం/ఎస్ ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్‌కు అప్పగించింది. ఆ ప్రైవేట్ సంస్థ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రాయల్టీని రెట్టింపు చేసింది. ప్రభుత్వ నిర్ణయించిన మేరకే కడతామని వ్యాపారులు అంటుండగా, తాము నిర్ణయించిన మేరకే కట్టాలని ఆ సంస్థ డిమాండ్ చేస్తోంది. దీంతో, గ్రానైట్ వ్యాపారులు ఆ సంస్థకు కాకుండా ప్రభుత్వానికి రాయల్టీ చెల్లిస్తున్నారు. సమస్యను పరిష్కరించే వరకూ తాము ఈ విధంగానే చేస్తామని చెప్తున్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో 6,157 గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇందులో మల్టీబుల్ బ్లేడ్ ఫ్యాక్టరీలు 1,250. స్లాబ్ సిస్టం కింద ఉన్నవి 2,750. ఇవన్నీ చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు నడుపుతున్నారు. రాయల్టీ ఆదాయం పక్కదారి పడుతోందంటూ దీనిని అరికట్టే పేరుతో వసూలు బాధ్యతను ఎం/ఎస్ ఎఎంఆర్ సంస్థకు ప్రభుత్వం రెండు నెలల క్రితం అప్పగించింది. గ్రావెల్, ఎగుమతి రాళ్లు, ఇతర మైనింగు కార్యకలాపాల నిర్వహిస్తున్న పరిశ్రమల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన రాయల్టీ ప్రకారం నెలకు రూ.70.50 కోట్లు వస్తుంది. దీనిలో ప్రభుత్వానికి ఆ సంస్థ జిఎస్‌టితో కలిపి రూ.55 కోట్లు చెల్లించాలి. మిగతా 15.50 కోట్లు మిగులుతుంది. అయితే, రెట్టింపు (రూ.70 వేలు) రాయల్టీ కట్టాలని ఆ సంస్థ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల వసూలు రెట్టింపు కానున్నా ప్రభుత్వానికి చెల్లించే మొత్తంలో మాత్రం తేడా ఉండదు. రెట్టింపు వసూళ్ల వెనుక పంపకాలున్నాయనే చర్చ సాగుతోంది. అదనంగా చెల్లించలేమని, ఫ్యాక్టరీలు మూసేయడం తప్ప మరో మార్గంలేదని యజమానులు తేల్చి చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, గనుల శాఖ మంత్రితో యజమానులు సమావేశమై చర్చలు జరిపారు. పరిష్కారానికి ఒక కమిటీని ఏర్పాటైంది. ఏం పరిష్కారం చూపుతుందో చూడాలి.

# విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించం




అమరావతి బ్యూరో నవంబరు 6(సందేశం టైమ్స్) : విధి నిర్వహణలో అలస త్వాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమ ని అధికారులను ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. మంగళగిరిలోని ఎక్సైజ్‌శాఖ కమిషనర్ కార్యాలయంలో అన్ని జిల్లాల అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. ములకల చెరువు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. నేరం జరిగిన సందర్భంలో పాటించాల్సిన సాధారణ ప్రొటోకాల్‌ను అనుసరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై రాష్ట్ర స్థాయిలో ఎక్సైజ్‌శాఖ కమిషనర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్లు ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం సమీక్ష నిర్వహించాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి సహా మరో 4 జిల్లాల్లో అధికారుల పనితీరుపై ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ సిహెచ్ శ్రీధర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కల్లు విక్రయాల పరిణామాలను తరచూ గమనిస్తూ ఉండాలన్నారు. రానున్న రెండు రోజుల్లో ఈ అంశంపై జిల్లా స్థాయిలో పూర్తి సమాచారంతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వివిధ స్థాయిల్లో ఉన్న క్రమశిక్షణ కేసులను విచారించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. పర్మిట్ రూమ్ లైసెన్స్ ఫీజు బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం సీసాను తప్పనిసరిగా సురక్షా యాప్‌తో స్కాన్ చేయాలని సూచించారు. నవోదయం 2.0 అమలుకు సంబంధించి శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో కొంత బాధ్యతా రాహిత్యం కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ దేవ్ కుమార్, సంయుక్త కమిషనర్లు అనసూయాదేవి, నాగలక్ష్మి, అరుణరావు, ఒఎస్‌డి చంద్రశేఖర నాయుడు తదితరులు పాల్గొన్నారు

# బాలిరెడ్డిగారిపల్లి వద్ద 16 ఏనుగుల హల్‌చల్



కల్లూరు, నవంబరు 6(సందేశం టైమ్స్) : పులిచెర్ల మండలం కల్లూరు-పీలేరు హైవే సమీపంలోని బాలిరెడ్డిగారిపల్లి వద్ద బుధవారం పగలంతా పదహారు ఏనుగుల మంద హల్‌చల్ చేశాయి. కల్లూరు-అయ్యావాండ్లపల్లి రోడ్డుకు ఆనుకొని ఉన్న మామిడితోటలో గజరాజులు తిష్ఠ వేయడంతో అటవీశాఖ అధికారులు తీవ్ర ఆందోళన చెందారు.ఏనుగుల గుంపు ఉన్న మామిడితోటను సిబ్బంది చుట్టుముట్టారు. తోటలో నుంచి బయటకు రాకుండా నలువైపులా టపాకాయలు పేల్చడంతో ఏనుగులు కోపంతో ఘీంకారాలు చేశాయి. కొంతదూరం ట్రాకర్స్‌ను ఏనుగులు తరుముకుని చెమటలు పెట్టించాయి. మామిడితోట నుంచి పగటి వేళలో ఏనుగుల గుంపు బయటకు వస్తే ప్రజలకు ప్రజలకు ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన రేంజర్ థామస్ సుకుమార్, ఎఫ్ఎసవో మహమ్మద్ షఫీ తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ముందుగా మంగళవారం రాత్రి తూర్పు విభాగ అటవీ ప్రాంతంలోని సూరప్పచెరువు నుంచి రెండు గున్న ఏనుగులతో కలిసి 16 ఏనుగుల మంద కుమ్మరిపల్లె వద్దకు చేరుకున్నాయి. రవికుమార్, ధర్మేంద్ర, బాబుకు చెందిన మామిడి, కొబ్బరిచెట్లను ధ్వంసం చేసిన ఏనుగులు పశుగ్రాసం తినేసి రాతికూసాలను విరిచేశాయి. అక్కడి నుంచి కల్లూరు-పులిచెర్ల రోడ్డును దాటుకున్న ఏనుగుల మంద వీకే పల్లి వద్దకు చేరుకొని రెడ్డిశేఖర్ నాయుడికి చెందిన మామిడిచెట్ల కొమ్మలను, రాతికూసాలను విరిచేశాయి. అక్కడి నుంచి బాలిరెడ్డిగారిపల్లి, నల్లగుట్టపల్లి, అయ్యావాండ్లపల్లి, యర్రంవాండ్లపల్లి వరకు వెళ్లిన ఏనుగులు పలురకాల పంటలను ధ్వంసం చేశాయి. చెరుకువారిపల్లిలో దామోదర్‌కు చెందిన పొలంలో బీభత్సం చేసిన ఏనుగుల మంద టమోటా, కాలీఫ్లవర్ పంటలను ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి తిరుగుముఖం పట్టిన ఏనుగులు మునిరెడ్డిగారిపల్లి వద్దకు చేరుకోవడంతో తెల్లారింది. బాలిరెడ్డిగారిపల్లిలో మునిరెడ్డి, మధురెడ్డి, అమరనాథరెడ్డి, ప్రతాపరెడ్డికి చెందిన మామిడిచెట్ల కొమ్మలను విరుస్తూ ఘీంకారం చేయడంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. అప్పటికే అక్కడికి చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు టపాకాయలు పేల్చడంతో సిబ్బందిపై అవి తిరగబడ్డాయి. దీంతో ట్రాకర్స్ ప్రాణ భయంతో పరుగులు తీశారు. కల్లూరు- అయ్యావాండ్లపల్లి రోడ్డు సమీపంలో ఉన్న సోమసుందర్‌రెడ్డి, ప్రతాపరెడ్డికి చెందిన మామిడితోటలో ఏనుగుల మంద నిలకడగా నిలబడ్డాయి. సమాచారం అందుకున్న రేంజర్ థామస్ సుకుమార్, ఎఫ్ఎసవో మహమ్మద్ షఫీ, ఎఫ్‌బీవోలు కృష్ణమూర్తి, మధు సిబ్బందితో హుటాహుటిన మామిడితోట వద్దకు చేరుకున్నారు.

# ఎన్నటికి పూర్తయ్యేను రామా



నవంబరు 6(సందేశం టైమ్స్) :ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పూర్తయి భద్రాద్రి జిల్లాలో కొన్ని పంపుహౌస్‌ల ద్వారా నీళ్లు కూడా విడుదలవుతున్నాయి. కానీ, ఆ నీటిని ఖమ్మం జిల్లాలోని పాలేరుకు అనుసంధానం చేసేందుకు చేపట్టిన లింక్ కెనాల్, టన్నెల్ నిర్మాణ పనులు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ముందుకు సాగడం లేదు. దీంతో 'ఎన్నటికి పూర్తయ్యేను సీతారామా' అంటూ తిరుమలాయపాలెం మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముమ్మరంగా సాగిన కాలువ నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొత్తానికే మూలనపడ్డాయి. రేవంత్ సర్కారు బిల్లులు చెల్లించని కారణంగా కాంట్రాక్టర్లు కూడా పనులను నిలిపివేశారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణం కోసం భూసేకరణను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయలేదు. 'అది అందుబాటులోకి వచ్చేది ఎప్పుడో? గోదావరి జలాలతో పాలేరును నింపేదెప్పుడో? తమ పంట పొలాలకు సాగునీళ్లు అందించేదెప్పుడో?' అనుకుంటూ స్థానిక రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.తిరుమలాయపాలెం, నవంబర్ 5బీ ఉమ్మడి జిల్లాలో దాదాపు ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి నదిపై భద్రాద్రి జిల్లా బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుతం భద్రాద్రి జిల్లాలో 104 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువల తవ్వకం పనులు పూర్తయ్యాయి. డిస్ట్రిబ్యూటరీ కాలువల తవ్వకానికి భూసేకర, టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం పాలేరు లింక్ కెనాల్, సత్తుపల్లి ట్రంక్ కెనాల్ పనులు సాగుతున్నాయి.గత బీఆర్ఎస్ పాలనలోనే పాలేరు లింక్ కెనాల్‌ను రూ. 1,600 కోట్లతో చేపట్టారు. ఏన్కూరులోని 104.4వ కిలోమీటరు వద్ద నుంచి పనులు ప్రారంభించారు. ఏన్కూరు నుంచి పాలేరు వరకు 76.925 కిలోమీటర్ల మేర కాలువ తవ్వకం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకుగాను 2,606 ఎకరాల భూమిని సేకరించాలి. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే 758 ఎకరాల భూమి కొనుగోలు చేసింది. సీతారామ ప్రాజెక్టు పాలేరు లింక్ కెనాల్ 13, 14, 15, 16 ప్యాకేజీల పనులకు బీఆర్ఎస్ పాలనలోనే తవ్వకాలు జరిగాయి. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పనులు జరగడం లేదు. పాలేరు లింక్ కెనాల్‌లో భాగంగా 13వ పాకేజీలో జూలూరుపాడు వద్ద టన్నెల్ తవ్వకం పనులు ప్రారంభమే కాలేదు. డోర్నకల్ మండలంలో 10 కిలోమీటర్ల కాలువ తవ్వకం పనుల్లో జాప్యం జరుగుతూనే ఉంది. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు మండలాల్లో 29 కిలోమీటర్ల మేర కాలువ తవ్వాల్సి ఉండగా.. కనీసం పనులు కూడా ముందుకు సాగడం లేవు.

# పత్తి పంటను ధ్వంసం చేసిన అటవీ అధికారులు



చంద్రుగొండ, నవంబరు 6(సందేశం టైమ్స్): పోడు భూముల్లో గిరిజనులు సాగు చేసిన పత్తి పంటను అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేశారు. ఈ ఘటన చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రావికంపాడు పంచాయతీ పరిధిలోని పోడు భూముల్లో కొందరు గిరిజనులు పత్తి పంట సాగు చేశారు. ఈ క్రమంలో సాయంత్రం దాదాపు వంద మంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తమ వాహనాల్లో కొడవళ్లు, గొడ్డళ్లు, చేతికత్తులతో గిరిజనులు సాగు చేసిన భూముల వద్దకు చేరుకొని.. గుగులోత్ వాలి, తేజావత్ సరోజ సాగు చేసిన సుమారు ఐదు ఎకరాల పత్తి పంటను ధ్వంసం చేశారు.%దీంతో పంట భూముల వద్దకు బుధవారం ఉదయం చేరుకున్న గిరిజనులు అటవీ శాఖ అధికారులు పీకివేసిన పంటను చూసి బోరున విలపించారు. అటవీ శాఖ అధికారులను తమ పంటను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ పీకివేసిన మొక్కలతో గ్రామంలోని రహదారిపై నిరసన తెలిపారు. ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ హయాంలో తమకు పోడు పట్టాలు వస్తే, ఇప్పటి కాంగ్రెస్ పాలనలో అధికారులు పట్టాలు ఇవ్వకపోగా.. తాము సాగు చేసిన పంటలను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. పంటలు వేసినప్పుడు సాగు చేయొద్దని అటవీ అధికారులు తమకు చెప్పలేదని, చేతికొచ్చిన పంటలను ఇప్పుడు ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పంటలను ధ్వంసం చేసిన అధికారులు, సిబ్బందిపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు, గిరిజనులు డిమాండ్ చేశారు.

# వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి ఫుట్‌పాత్ కబ్జా..

## సహకరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు



ఖిలావరంగల్, నవంబరు 6(సందేశం టైమ్స్) :'ఇటెడు రా అంటే ఇల్లంతా నాదే' అన్న సామెత వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ముఖ్యమైన దారి విషయంలో అక్షరాలా నిజమవుతోంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు దారి చూపాల్సిన ఈ మార్గం, ప్రస్తుతం కబ్జాదారులు పాగా వేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద పాదచారుల కోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా చిన్న సొరంగ మార్గం లాంటి ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేసింది. సాధారణ సమయాల్లో కంటే భారీ వర్షాలు వచ్చినప్పుడు నడక దారి ఎంతగానో ఉపయోగపడుతుంది.%రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఒక మార్గంలో మురికి నీరు, మరో మార్గంలో తాగునీరు నిత్యం ప్రవహిస్తోంది. అయితే ఈ నీటి నుంచి నడవ లేక వృద్ధులు, మహిళలు, విద్యార్థులు పాదాచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌ఫాత్‌ను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. అలాగే భారీ వర్షాలు కురిసినప్పుడు, రైల్వే అండర్ బ్రిడ్జికి రెండు వైపులా ఉన్న ప్రధాన రహదారుల మీదికి వరద నీరు చేరుతోంది. ఆ సమయంలో బస్సులు, లారీలు లాంటి భారీ వాహనాలు మాత్రమే రాకపోకలు సాగిస్తాయి. అయితే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా వెళ్లడానికి ఈ ప్రత్యేక ఫుట్‌పాత్ మాత్రమే ఏకైక మార్గం. అలాంటి కీలకమైన దారిని ఆక్రమించుకోవడం విమర్శలకు దారితీస్తోంది.ఈ మధ్యకాలంలో ముఖ్యమైన ఫుట్‌పాత్‌ను కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని ఇప్పటికే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. పాన్ షాప్, బిర్యానీ సెంటర్, పంక్చర్ షాప్ వంటివి ఏర్పాటు చేసుకొని పాదాచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ట్రాఫిక్ ఐలాండ్‌కు ఆనుకొని రోడ్డుపై పంక్చర్ షాపు నిర్వహిస్తున్నా ట్రాఫిక్ పోలీసులు తొలిగించాల్సింది పోయి ఆ షాపు యజమానికి సహకరిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఫుట్‌ఫాత్ మీది నుంచి కిందికి దిగేందుకు అనువుగా ఉన్న రోడ్డుపై పాదాచారులు నడవ రాకుండా ద్వంసం చేసి వారికి అనుకూలంగా మరమ్మతులు చేపట్టినట్లు స్థానికులు ఆరోపించారు. ప్రస్తుతం కబ్జాదారులు మరింత రెచ్చిపోయి ఏకంగా తమ షెడ్డు నిర్మాణం కోసం ఫుట్‌పాత్‌లోనే ఇనుప రాడ్లు పాతారు. దీంతో నడవడానికి కూడా చోటు లేని పరిస్థితి ఏర్పడింది.ప్రజాధనం, ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన దారి ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత శాఖలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. బల్దియా సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, ఈ దారిని ఏర్పాటు చేసిన రైల్వే శాఖ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో కబ్జాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్థానికులు, నిత్యం ఆ దారి గుండా నడిచే పాదచారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరాల్లో ఉపయోగపడే దారిని తక్షణమే పునరుద్ధరించాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించకపోతే, ఇది భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్స్ ఓవర్ డోస్‌తో వ్యక్తి మృతి



హైదరాబాద్, నవంబరు 6(సందేశం టైమ్స్) : డ్రగ్స్ భూతం యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌కు అనేక మంది యువత బానిసలుగా మారిపోతున్నారు. ఎక్కడపడితే అక్కడ డ్రగ్స్ ఈజీగా లభ్యం అవుతుండటంతో యువత డ్రగ్స్‌ను విచ్చలవిడిగా వాడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న అనేక మంది డ్రగ్స్ భూతానికి బలైపోతున్నారు. తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారు. ఇటీవల కాలంగా హైదరాబాద్‌లో తరచుగా డ్రగ్స్ పట్టుబడటం కూడా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక విధంగా సిటీలోకి డ్రగ్స్ ఎంటరవుతూనే ఉంది. తాజాగా డ్రగ్స్ తీసుకుని ఓ వ్యక్తి మరణించడం సంచలనంగా మారింది.డ్రగ్స్ ఓవర్ డోస్‌తో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మొబైల్ రిపేర్ బిజినెస్ చేస్తున్న అలీ డ్రగ్స్‌కు బానిసగా మారాడు. డ్రగ్స్ తీసుకోకుండా ఉండలేని పరిస్థితికి వచ్చాడు. ఈ క్రమంలో నిన్న ఒక అపార్ట్‌మెంట్‌లో అలీ డ్రగ్స్ సేవించాడు. అయితే డ్రగ్స్ ఓవర్ డోస్‌గా తీసుకోవడంతో అలీ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలిసిన వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు అలీకి డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చింది?... ఎవరి దగ్గర తీసుకున్నాడు? అలీకి డ్రగ్స్‌ను ఎవరు విక్రయించారు? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు



హైదరాబాద్,నవంబరు 6(సందేశం టైమ్స్) : తెలంగాణను డ్రగ్స్ రహితంగా రాష్ట్రంగా మార్చేందుకు పోలీసులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. ఇటీవల కాలంలో హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో తరుచుగా డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది. డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకుని భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఇటీవల రహస్యంగా డ్రగ్స్ పార్టీలు చేసుకుంటున్నట్టు పక్కా సమాచారం అందడంతో ఎస్‌వోటీ పోలీసులు మెరుపు దాడులు చేసి అనేక మందిని అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. డ్రగ్స్ తీసుకుంటున్న వారితో పాటు డ్రగ్స్ విక్రేతలను కూడా అరెస్ట్ చేశారు. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ ముఠా గుట్టును ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు.రాజేంద్రనగర్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చినట్లు గుర్తించారు. నైజీరియా నుంచి డెడ్ డ్రాప్ పద్ధతిలో యువకులు డ్రగ్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది.

# భూ వివాదం.. తుపాకీతో కాల్చి పారేస్తామని బెదిరింపు



మెదక్, నవంబరు 6(సందేశం టైమ్స్) : భూ వివాదంలో తుపాకీ కలకలం సృష్టించిన ఘటన మెదక్ జిల్లాలో జరిగింది. హావేలి ఘనాపూర్ మండల కేంద్రం శివారులో రైతు సిద్దమ్మకు గ్రామంలో కొందరితో భూ తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భూ వివాదంపై మెదక్ జిల్లా కోర్టు నుంచి సిద్ధమ్మ ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రత్యర్థులు.. గ్రామ శివారులోని పొలం వద్ద సిద్దమ్మ సహా ఆమె కుటుంబీకులను తుపాకీతో బెదిరించారు. భూమి వద్దకు వస్తే తుపాకీతో కాల్చి పారేస్తానంటూ బెదురింపులకు దిగారు.

(Sandesham Times) TG TEL/25/A0348"Title: Sandesham Times"Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206"Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,"3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206" Phone: 9052045435."Printed at: Sunday Printing Press,"3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006